అడల్ట్స్ ఓన్లీ కథ

# అపరిచితుడు

వర్షం పడుతోంది.

తనువుకు శృంగార భావాల వరద తాకిడి మొదలయ్యింది. ఆ తాకిడికి కట్టుకున్నవాడి మీద కోపం కట్టలు తెంచుకుంది. 'అనూప్‌కి అసలు బుద్ధే లేదు. తాళి కట్టిన పెళ్ళాం ఇంట్లో ఒంటరిగా వుంటుందనీ, తనకూ కాసింత రిలాక్సేషన్ కావాలని అతడు అనుకోడు. తను ఆ మాట ప్రస్తావించినా ఏదో సాకు చెప్పి తప్పించుకుంటాడు. ఏ అర్ధరాత్రికో ఇంటికి చేరుతాడు. అలసిన శరీరంతో పడక మీద వాలి, క్షణాల్లో నిద్రపోతాడు'

మొగుడు అలా ప్రవర్తిస్తే, వయసులో వున్న ఆడదానికి ఆవేశం కలగడం చాలా సహజమైన విషయమే. కానీ ఆ ఆవేశం అడ్డదారి తొక్కితే!

ఈమధ్య సమీర ఆలోచనలు అదే ధోరణిలో సాగుతున్నాయి. ఎదురింట్లో అద్దెకు దిగిన బ్యాచిలర్ ఒక విధంగా అందుకు కారణమేమో?


అతడు ఆరడుగుల ఎత్తుంటాడు. ఎప్పుడూ నీట్‌గా కనిపిస్తూ, చిరునవ్వులు చిందిస్తుంటాడు. సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగమేమో, వేళాపాళా లేకుండా ఇంటికొస్తూ వుంటాడు. 'అయినా ఇంటికొస్తే తనకంటూ ఎవరున్నారని? అందుకే ఎక్కువ సమయం బయటే గడుపుతూ వుండొచ్చు'

సెల్‌ఫోన్ రింగయ్యింది. ఆలోచనలకు అడ్డుకట్టపడింది. సెల్ ఆన్ చేసి ''చెప్పండి'' అంది నిరాసక్తంగా. రింగ్ టోన్‌ని బట్టి అది అనూప్ నుండి అని తెలిసిపోయింది. అందుకే ఆ నిరాసక్తత.

''ఏం చేస్తున్నావ్?'' అతడికి తన తాలూకూ నిరాసక్తత అర్థం కాలేదు.

''ఆ..! ఏం చేయాలో తోచక, వర్షం చూస్తూ కూర్చున్నాను''

అతడు నవ్విన శబ్దం ''అంతేనా? జస్ట్ చూస్తూ వుంటావనుకోలేదు. వర్షం సినిమాలో త్రిషలా 'ఇన్నాళ్ళకు గుర్తొచ్చానా వానా..'



అంటూ వర్షంలో తడుస్తూ పాట పాడుతుంటావనుకున్నాను''

'నా ముఖానికి ఆ ఆనందం ఒక్కటే తక్కువ..' మనసులోనే గొణుక్కుంది. పైకి చిన్నగా నవ్వింది.

''అద్సరే! రాత్రి నేను ఇంటికి రావడం ఆలస్యమవుతుంది. ఆ విషయం చెప్పడానికే ఫోన్ చేసాను''

'తమరు ఎప్పుడు మాత్రం టైమ్‌కి ఇంటికి చేరుకున్నారు? పెళ్ళై సంవత్సరం కాకుండానే పెళ్ళాన్ని ఇంట్లో బందీ చేసి డబ్బు వేటలో పడ్డ మహానుభావులు కదా మీరు' మనసు మళ్ళీ గొణిగింది.

జె. సునీల్

''మాట్లాడవేంటి? కోపమొచ్చిందా..ఏం చేయను? ప్రాజెక్ట్‌వర్క్ త్వరగా పూర్తిచేస్తే మంచి బోనస్ అందిస్తామని మేనేజ్‌మెంట్ చెప్పింది. అందుకే..ప్లీజ్! కోపరేట్ విత్ మీ''

''అలాగే'' మెల్లగా పలికింది.

''రాబోయే ముందు రింగ్ చేస్తాను''

ఇక అనాలి కాబట్టి అంది ''వీలయినంత త్వరగా వచ్చేయండి''

''బై'' అవతలి వైపు కట్ అయ్యింది. ఆమె సెల్ పక్కన పెట్టేసింది.

'సంధ్యవేళ పడే ఈ చిటపట చినుకులలో స్త్రీ పురుషులు తనువులు తడిసాక, ఆ తర్వాత పడకగది చేరితే..ఆ అనుభవమే అద్భుతంగా వుంటుంది..కాని...'

పురుషుడు పక్కన లేకపోయినా వర్షంలో తడవాలనే కోరిక ఆమెలో కలిగింది. అందుకే మరేమీ ఆలోచించకుండా గడప దాటింది.

జడివానలో తనువు తడిసింది. ఆ వానలో అలా తడుస్తూనే వుండిపోవాలనిపించింది. చేతులు సాచింది. తన చుట్టూ తాను గుండ్రంగా తిరిగింది.

అలా తిరుగుతూ..తిరుగుతూ ఒక్కసారిగా ఆగింది.

ఎదురుగా..అ..త..డు!

ఒకటి..రెండు..మూడు..క్షణాలు!

ఏం చేయాలో తోచక తను అలాగే నిలబడి వుంది.

గొడుగు పట్టుకుని వున్న అతడు పది క్షణాల తర్వాత తనకు దగ్గరగా వచ్చాడు. తన మీద వర్షం పడకుండా గొడుగు అడ్డుపెడుతూ ''చనువుగా మీ దగ్గరకు వచ్చినందుకు క్షమించండి'' అన్నాడు.

సమీరకు ఏం మాట్లాడాలో తోచలేదు.

''వనకన్యలా వర్షంలో మీరు తడుస్తుంటే, ఒక అపురూప దృశ్యం చూస్తున్న భావన నాలో కలిగింది. నాకూ మీలా వర్షంలో చిందులేయాలనిపించింది. కానీ మనసులో కదలాడే భావాలకు ఆచరణలో ఓ రూపం ఇవ్వడం అందరికీ సాధ్యపడే విషయం కాదు. అందుకే అభినందించాలని మీ దగ్గరకు వచ్చాను''.

అప్పటికి గొంతు విప్పగలిగిందామె. ''రండి..ఇంట్లోకెళ్ళి మాట్లాడుకుందాం?''

ఆమె అంత త్వరగా అతడిని ఇంట్లోకి ఆహ్వానించటం వెనుక వున్న కారణం, గత కొద్ది రోజులుగా మనసులో పెంచుకున్న మరేదో భావం కావచ్చు).

సమీర ముందు నడిచింది. అతడు అనుసరించాడు.

ఇంట్లోకెళ్ళాక ఆమె అతడిని 'కూర్చోమన్నట్టు'గా సోఫా చూపించి, తనూ ఎదురుగా కూర్చోబోయింది. అప్పుడే తడిసిన తనువు గుర్తొచ్చింది. ''జస్ట్ వన్ మినిట్! డ్రస్ మార్చుకొస్తాను'' అతడి జవాబు కోసం ఎదురుచూడకుండా బెడ్‌రూమ్ వైపు వడివడిగా నడిచింది.

బెడ్‌రూమ్ తలుపు గడియ వేసుకుని తడిసిన చీరను వంటి నుండి తప్పించింది. లంగా, జాకెట్ కూడా తడిసిపోయి వంటికి అతుక్కుపోయాయి. ఆమె హేంగర్ నుండి టవల్ అందుకుని వళ్ళంతా తుడుచుకుంది. అదే టవల్ వంటికి చుట్టుకుంటూ మొదట జాకెట్, ఆ తర్వాత లంగాను వంటి నుండి వేరుచేసింది. అల్మైరా నుండి పొడిబట్టలు అందుకుని ధరించింది.

అద్దంలో తనను తాను చూసుకున్నాక, బెడ్‌రూమ్ తలుపు తెరిచి హాల్లోకి నడిచింది. అప్పుడే అటు చూసింది.

అతడి చూపులు తననే చూస్తున్నాయి. ఆ చూపుల్లో కాంక్ష కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది.

సాధారణంగా పెళ్ళైన ఆడదానికేసి అలా చూసే మగాడి మీద ఆ స్త్రీకి కోపం రావాలి. కానీ ఆమెకు కోపం రావటం లేదు.

అందుకే దగ్గరగా వెళ్ళాక అడిగింది ''మీ పేరు?''

అతడు కొద్దిక్షణాలు మౌనంగా వున్నాక, నిలువుగా తలాడించాడు. ''నా పేరు ప్రమోద్‌కుమార్''

''నా పేరు సమీర''

''నేను ఆ ఇంట్లో దిగినప్పటి నుండి

## మకాం మారుస్తున్న అమీషా!

అమీషా పటేల్‌కి బాలీవుడ్‌లో ఇప్పుడు చెప్పుకోదగిన ఆఫర్లు లేకపోవడంతో సౌత్ సినిమాల్లో అవకాశాలు చేజిక్కించుకోవాలని పట్టుదలతో వుందిట. అందులో భాగంగానే తన మకాంని ముంబాయి నుంచి చెన్నయ్‌కి మార్చాలని ఆలోచిస్తోందని ఆమె సన్నిహితుల ఉవాచ. ఆల్రెడీ చెన్నయ్‌లో మంచి ఇల్లు కూడా తీసుకుందని- తెలుగు, తమిళ సినిమాల్లో చాన్సుల కోసం ప్రయత్నాలు మొదలెడుతోందని అంటున్నారు. మరి అమీషా అదృష్టం ఎలా వుందో?



మిమ్మల్ని గమనిస్తూనే వున్నాను. మీరెక్కువగా ఒంటరిగా కనిపిస్తుంటారు''

అతడి మాటలకు ఆమె కాస్త కంగారుపడింది. 'తను అతడిని పరిశీలించినట్టుగానే తనకు తెలియకుండా అతడూ తనను గమనిస్తున్నాడా?'

తన కంగారును అణచుకుంటూ ఆమె చెప్పింది. ''మావారు ఎక్కువ సమయం ఆఫీసులోనే గడుపుతుంటారు. అందువల్లే నేను ఒంటరిగా కనిపిస్తుంటాను''

''ఇక మీదట అప్పుడప్పుడు నేను మీకు కంపెనీ వుంటానులేండి''

ఆమె అతడికేసి చురుగ్గా చూసింది. 'ఇతడు చాలా ఫాస్ట్' మనసులోనే అనుకుంది.

ఆ చూపులు గమనించాక అతడు తనను తాను సర్దుకుంటూ ''ఐమీన్!.. మీరు నా ప్రజెన్స్ కోరుకుంటేనే'' వాక్యం పూర్తి చేయకుండా ఆపాడు.

మరేం మాట్లాడాలో తెలియనట్టు కొద్దిక్షణాలు దిక్కులు చూసాక ''కాఫీ తీసుకొస్తాను'' అంటూ వంటగదిలోకెళ్ళిపోయింది.

ఐదు నిముషాల తర్వాత అతడు కాఫీ తాగి వెళ్ళిపోయాడు.

★ ★ ★

రోజురోజుకి అతడితో పరిచయం మరింత దగ్గరవుతోంది. ప్రతిరోజు ఏదో సమయంలో అతడు ఆ ఇంటికి వచ్చి కాసేపు ఆమెతో కబుర్లు చెపుతూ కూర్చొనేవాడు. ఆ సమయంలో అతడి చూపులు, చేష్టలు అదోలా వుండేవి. అతడికేం కావాలో ఆమెకు అర్థమైపోయేది. తనకు కావలసిందీ అదే కాబట్టి, అతడి చూపులు, చేష్టలు ఆమె ఎంజాయ్ చేసేది. కానీ ఏదో రోజు తను ఎదురుచూసే అనుభవం ఎదురవుతుందని ఆమెకు తెలుసు. ఆ క్షణాలు ఎంత త్వరగా వస్తాయా? అని ఎదురుచూస్తోంది.

ఎప్పటిలాగే ఒకరోజు ప్రమోద్ వచ్చాడు. ఆమె అప్పుడే స్నానం చేసి, హాల్లోకి వచ్చింది. కాలింగ్ బెల్ చప్పుడు వినిపించి, వచ్చిందెవరో తెలిసే తలుపుతీసింది.

''వావ్! సువాసన అదిరింది'' లోపలికి రాగానే గట్టిగా గాలి పీలుస్తూ అన్నాడు.

ఆమె హాయిగా నవ్వింది.. ఒక్కక్షణం.. హఠాత్తుగా ఆమె నవ్వు ఆగింది.

తనువు చిన్న జర్క్‌కి లోనయ్యింది. అప్పుడే ఆమె తలదించి తన నడుముకేసి చూసుకుంది.

ప్రమోద్ చేయి తన నడుము మీద వాలి వుంది. కొద్దిక్షణాల పాటు ఏం చేయాలో తోచలేదు. 'ఆ చేయిని తీసేయాలా? లేక అతడు మరింత చనువు తీసుకుంటున్నా అంగీకరించాలా? కాని..కాని ఈ స్పర్శ కలిగించే సుఖమే కదా నేను కోరుకుంటున్నది?' అని అనుకోగానే ఆమెకు ఆ చేయి తొలగించాలనిపించలేదు.

ఆమెకు కాస్త సిగ్గనిపించింది. అతడి ప్రయత్నం అడ్డుకోవాలనే అనుకుంది. కానీ శరీరం సహకరించలేదు.

అతడు ఆమె జాకెట్ ఒక్కో హుక్ తప్పిస్తున్నాడు. ఆమె తన కింది పెదవిని పై పంట నొక్కిపట్టింది.

సెల్‌ఫోన్ మోగిన శబ్దం.

ఇద్దరూ ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అతడు ఆమెకు దూరంగా జరిగి తన జేబులు తడుముకున్నాడు. సమీర చప్పున జారిన కొంగును భుజాల మీదకు లాక్కుని అచ్ఛాదన తొలగిన ఎదపొంగులను కప్పుకుంది. అప్పుడే ప్రమోద్ ముఖంలోకి చూసింది.

అతడు చాలా కంగారుగా సెల్ రిసీవ్ బటన్ నొక్కి ''ఏయ్! ఏంటీ టైమ్‌లో ఫోన్ చేసావ్?'' ప్రశ్నించాడు.

అవతలి వైపు నుండి జవాబేం వినిపించిందో ఆమెకు తెలియదు. కాని అతడి ముఖంలో ఒక్కసారిగా రంగులు మారాయి. క్షణాల్లో ముఖమంతా చెమటలు పట్టేస్తుంటే ''మైగాడ్...'' అన్నాడు.

''...ఏ...ఏమయ్యింది?'' అడిగిందామె.

అప్పుడే ఫోన్ కట్ చేసిన అతడు, ఆమె ముఖంలోకి చూసాడు. అంతలోనే తల అడ్డంగా విదిలించి-


''నేను, నిన్ను మళ్ళీ కలుస్తా'' అంటూ వెనుతిరిగాడు.

సమీర అచేతనంగా అలాగే నిలబడిపోయింది. పెదవి వరకూ వచ్చిన మధురఫలం చేజారిపోయిన భావం. వేడెక్కిన తనువు చల్లబడడం కోసం మరోసారి బాత్‌రూమ్‌లో దూరింది. షవర్ కింద పావుగంట వున్నాక గానీ మొదడు పని చేయటం ప్రారంభించలేదు.

డ్రస్ ఛేంజ్ చేసుకుని హాల్లోకి వచ్చాక, అప్పటి వరకూ జరిగినదంతా మరోసారి కనుల ముందు కదలాడింది. అప్పుడు అనిపించింది. 'అవునూ! ఫోన్ రాగానే ప్రమోద్ అంత కంగారుగా ఎందుకెళ్ళిపోయినట్టు?'

## సంగీత పెళ్ళి?

**తెలుగు, తమిళ చిత్రాల్లో హీరోయిన్‌గా రాణిస్తున్న సంగీత త్వరలోనే సినిమాలకు గుడ్‌బై చెప్పబోతోంది అనే వార్త టాలీవుడ్‌లో వినిపిస్తోంది. ఎందుకంటే ఆమె కోసం వరుడిని అన్వేషిస్తున్నారట ఆమె తల్లిదండ్రులు. ప్రస్తుతం ఒప్పుకున్న సినిమాలను పూర్తి చేసేసి పెద్దలు కుదిర్చిన పెళ్ళి చేసుకుని లైఫ్‌లో సెటిల్ అయిపోదామని సంగీత భావిస్తున్నట్టు ఆమె సన్నిహితుల ఉవాచ. శుభం!**



అతడికోసారి ఫోన్ చేయాలనిపించింది. సెల్‌ఫోన్ అందుకుంది. అతడెప్పుడో ఓసారి సెల్‌నంబర్ ఇచ్చాడు. ఫీడ్ చేసి వున్న ఆ నంబర్ డయల్ చేయబోయి..ఆగింది.

'ఊహు! ఈరోజు వద్దు.. సాయంత్రం వరకూ కనిపించకపోతే రేపు ఫోన్ చేద్దాం' అనుకుంది.

మనసంతా అదోలా..ఏదో పిచ్చిపట్టినట్టుగా వుండడంతో బెడ్‌రూమ్‌లోకి వెళ్ళి బెడ్ మీద వెల్లకిలా పడింది.

మధ్యాహ్నం వరకూ అలాగే వుండిపోయాక, ఆకలిగా అనిపించి బెడ్‌రూమ్‌లో నుండి హాల్లోకి వచ్చింది. టి.వి. ఆన్ చేసి, కిచెన్ వైపు వెళ్ళబోతూ ఆగిపోయింది.

'మున్నా అరెస్ట్' అంటూ స్క్రోలింగ్ న్యూస్‌లో వస్తోంది.

'ప్రమోద్ కుమార్‌గా పేరు మార్చుకున్న మున్నా'

'ముంబాయి నుంచి హైదరాబాద్ వచ్చి రాంనగర్‌లో వుంటున్న మున్నా'

'ముంబాయి మసీదు బాంబ్ బ్లాస్ట్‌లో మున్నా ప్రధాన నిందితుడు'

'పోలీసులకు దొరకకుండా తప్పించుకుని తిరుగుతున్న మున్నా'

ఆ స్క్రోలింగ్ న్యూస్ చదువుతున్న సమీర మనసులో ఏదో అనుమానం కదలాడింది. 'ఫోన్ రాగానే ప్రమోద్ కంగారుగా వెళ్ళిపోయాడు..ఎందుకు?'

మరేదో ఆలోచన మనసులో కలగడంతో ఆమె నెమ్మదిగా కిటికీ దగ్గరగా వెళ్ళింది. అటుకేసి చూడటంతోనే ఒక్కసారిగా షాక్. ప్రమోద్ ఇంటిముందు పోలీస్‌వ్యాన్ వుంది. ఆ ఇంటి తలుపులు తెరుచుకుని వున్నాయి. ఆ ఇంటి లోపల పోలీసుల వెతుకులాట స్పష్టంగా కనిపిస్తోంది.

'అంటే... అంటే... తను ఇష్టపడి తనను తాను అర్పించుకోబోయిన ఆ వ్యక్తి నేరస్థుడా! దేశద్రోహా?' ఆమెకు గుండె వేగం పెరిగిపోయింది. అంతలోనే మరో అనుమానం 'ఇ..ఇప్పుడు అతడి పరిచయాలు, స్నేహాల మీద పోలీసుల ఆరా మొదలవుతుందేమో! మరి తన గురించి కూడా పోలీసులకు తెలిసిపోతుందా? వారు తనను ఇంటరాగేట్ చేస్తారా? తన పేరు కూడా పేపర్‌లో వస్తుందా? అప్పుడు తన గురించి బంధుమిత్రులు ఏమనుకుంటారు? తన భర్త రియాక్షన్ ఏమిటి? అసలు ఆ విషయం బయటపడ్డాక తన పరిస్థితి ఏమిటి? ఆమెకు వళ్ళంతా చెమటలు పట్టేసాయి. భోం చేయాలనిపించలేదు. పోలీసులు ఏ నిముషాన్నైనా తన ఇంటికి రావచ్చన్న భయం..మనిషిని ఒక్కచోట నిలువనీయడం లేదు.

ప్రతిక్షణం నరకంలా గడవటమంటే ఏమిటో అనుభవంలోకి వచ్చిన సమయమిది.

సాయంత్రమయ్యింది. అనూప్ ఇంటికొచ్చాడు. సోఫాలో కూర్చున్నాక, ఆమెకేసి అదోలా చూసి ''ఏంటలా వున్నావ్?'' అడిగాడు.

''ఏం లేదు. నేను బాగానే వున్నాను'' తప్పించుకోబోయింది సమీర.

అతడు లేచి వచ్చి, ఆమె వంటిమీద చెయ్యేసాడు. ''అరే! ఒళ్ళు కాలిపోతోంది. జ్వరమొచ్చినట్టుంది. పదా! డాక్టర్ దగ్గరకెళ్దాం''

తనకు జ్వరమొచ్చిన విషయం అప్పటికి గానీ ఆమెకు తెలియలేదు. తనువును గురించిన స్పృహ అస్సల్లేదు. ''వద్దొద్దు. టాబ్లెట్ వేసుకుని పడుకుంటాను''

అతడు బలవంతపెట్టలేదు. ''సరే..నువ్వు పడుకో. నేను కాఫీ కలుపుకొస్తాను. టాబ్లెట్ వేసుకుని కాఫీ తాగుదువు'' అంటూనే కిచెన్ వైపు వెళ్ళాడు.

ఆమెకు బెడ్‌రూమ్‌లోకి వెళ్ళాలనిపించలేదు. కిటికీ దగ్గరకు వెళ్ళి మరోసారి చూసాక, వచ్చి సోఫాలో కూర్చుని టీవీ న్యూస్ చూడసాగింది.

'పోలీసులు ప్రమోద్‌కుమార్‌ని అరెస్ట్ చేసి తీసుకెళుతున్న దృశ్యాలు, అతడున్న ఇంటి లోపల దృశ్యాలు' చూపిస్తూ న్యూస్ రీడర్ ఆ విశేషాలు చెపుతోంది. 'ముంబాయి మసీదు బాంబ్ బ్లాస్ట్‌లో మున్నా ప్రధాన నిందితుడు. ముంబాయి నుంచి పారిపోయి హైదరాబాద్ చేరాడు. గత మూడు నెలలుగా రాంనగర్‌లో వుంటున్న మున్నా, ప్రమోద్‌కుమార్‌గా పేరు మార్చుకుని, చుట్టుపక్కల వారికి అనుమానం కలగకుండా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌లా చెలామణీ అవుతున్నాడు. మున్నా అనుచరుడు ముంబాయిలో దొరకటంతో అతడి అడ్రస్ బయటపడింది.

ముంబాయి పోలీసుల నుండి ఇన్ఫర్మేషన్ అందుకున్న హైదరాబాద్ పోలీసులు పకడ్బందీగా ప్లాన్ చేసి మున్నాను అరెస్ట్ చేసారు. చివరి నిముషంలో అతడి గ్యాంగ్ నుండి అందుకున్న ఫోన్‌కాల్‌తో, అలర్టై పారిపోతున్న మున్నా రాంనగర్ చౌరస్తాలో దొరికాడు. అతడి సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్న పోలీసులు, అందులో వున్న నంబర్ల ఆధారంగా, అతడికున్న కనెక్షన్స్ గురించి ఎంక్వయిరీ చేస్తున్నారు''


సమీరకు తను అతడికి ఫోన్ చేయబోయి, మనసు మార్చుకున్న విషయం గుర్తొచ్చింది.

'ఒకవేళ తను అప్పుడే అతడికి ఫోన్ చేసి వుంటే, ఇప్పటికే పోలీసులు తన ఇంటిని చుట్టుముట్టి వుండేవారు. అందులో అనుమానం లేదు'

అనూప్ టాబ్లెట్, వాటర్, కాఫీ ట్రేలో పెట్టుకొచ్చి ఆమె పక్కనే కూర్చున్నాడు. ఆమెకు టాబ్లెట్ అందించి, నీళ్ళు తాగించాక, కాఫీ కప్పు చేతికిచ్చాడు. తనూ కాఫీ సిప్ చేస్తూ అప్పుడే టి.వి.కేసి చూసిన అతడు ''అరే! నువ్వూ ఈ న్యూసే చూస్తున్నావా? అందుకే నీకు భయంతో జ్వరం వచ్చింది. మన ఇంటి ఎదురుగా తీవ్రవాది వున్నాడని తెలిస్తే భయం కలగటం సహజం. కానీ..మన చుట్టూ ఎవరున్నా, మనం తప్పుచేయనంత కాలం భయపడనవసరం లేదు. కాబట్టి ఇలాంటి అనవసర భయాలు మానుకో'' ఆమెను దగ్గరగా తీసుకున్నాడు.

ఆ క్షణం భర్త కౌగిలి ఓ రక్షణ కవచంలా, అంతులేని ధైర్యాన్ని కలుగచేసింది. ఆమె మనసులోని భయం క్రమంగా తగ్గసాగింది. 'భర్తమీది అసంతృప్తి, అపరిచితులతో స్నేహానికి దారి తీస్తే..ఒక్కోసారి ఇలాంటి పరిణామాలు ఎదుర్కోవలసి రావచ్చన్న విషయం నాకు ఇప్పుడే తెలిసింది. నేను చాలా అదృష్టవంతురాలిని. వెంట్రుకవాసిలో పెద్ద ప్రమాదం తప్పించుకుని, పరువుతోపాటు, నా జీవితాన్నీ కాపాడుకున్నాను' సమీర భర్త ఛాతీమీద తలదాచుకుని, నిశ్చింతగా నిద్రపోయింది.

☆



## ప్రేమాయణానికి ఫుల్‌స్టాప్!

**బా**లీవుడ్ భామ కిమ్‌శర్మ ఇకపై తన దృష్టంతా సినిమా కెరీర్‌పైనే పెట్టదల్చుకున్నట్టు తాజాగా సెలవిచ్చింది. క్రికెటర్ యువరాజ్ సింగ్‌తో చెట్టాపట్టాలేసుకుంటూ ఇంత కాలమూ తిరిగి జనాల దృష్టిలో పడిన కిమ్‌శర్మ- ఇక ఆ ప్రేమాయణానికి ఫుల్‌స్టాప్ పెట్టేసినట్టేనట. అనవసరంగా తను వేరే వ్యాపకాల్లో (బహుశా ప్రేమాయణమే కావచ్చు) పడి కెరీర్‌ని నిర్లక్ష్యం చేసానని వాపోతున్న కిమ్‌శర్మ ఇక కాలాన్ని వృధా చేయకుండా సినిమాలపైనే దృష్టి పెడతానంటోంది. మంచిదే!